విన్న ఉదయం శ్రీ రంగాగారు, వాగాయలంక అ విగర్ద పెద్దపోడు చల్లపల్లి కొడాలో జరిగిన సంగారంగవలలో పసంగించి తరువాత బందరు చేరుకున్నారు

క్యూబా వ్యవహారాలలో అమెరికా జోక్యం

రుమేనియా చెకోస్లావేకియా ఆరోపణ

ఐక్యరాజ్యసమితి, ఫిబ్రవరి 5

క్యూబా అంతరంగిక వ్యవహారాలలో అమెరికా జోక్యం జేయకోవటం మంచిదని మెక్సికో ఆదేశించవలసిందిగా కోరుతూ ఒక తీర్మానం మెక్సికోయిదానను రుమేనియా జెకోస్లోవేకియా దేశాలు నేడు సమితిలో విన్న వ్రతపాదించాయి.

జనరల్ అసెంబ్లీ రాజకీయ వ్యవహారాల సంఘం రేపు ఈ ముసాయిదాపై చర్చ జరుపుతుంది

బీడు భూముల సేద్యంలో ఘన విజయాలు

మాస్కో, ఫిబ్రవరి 5

సోవియట్ దేశంలో 1.6 మిలియన్ హెక్టర్ల భూమి (ఒక్కొక్క హెక్టరు దాదాపు 2.5 ఎకరాలకు సమానం) రష్యాపు పటలో ఉన్నాయి గోధుమ పంట సమయంలో సోవియట్ దేశం ప్రపంచంలో ప్రథమ స్థానాని అందరిస్తున్నది. సోవియట్ దేశం గోధుమలేగాక రై, బార్లీ, గోటి మొదలైన ధాన్యాలుకూడా పండిస్తున్నది. ఇటీవలి సంవత్సరాల్లో మొక్కజొన్నపంట కూడా బాగా అభివృద్ధి చేయబడుతున్నది.

కజకస్తాన్, సైబీరియా, ఓల్గావదీతీరం, ఉత్తర మొదలైన ప్రాంతాల్లో బీడు భూములు సేద్యంలోకి తేవటంలో ధాన్యం ఉత్పత్తి మరింత యెక్కువయింది

సోవియట్ దేశంలోని తూర్పు మండలాల్లో భూమి అనేక శతాబ్దాలుగా బీడుపడి ఉన్నది తూర్పు పసిఫిక్ రష్యా యొక్క దలంలోని ప్రకృతి సంపదను వినియోగించుకొన లేకపోయింది భూమి లేక అక్కడి అటవులోని రైతులు తమ స్వదేశాలను వదిలి యీ ప్రాంతాలకు ఉచితంగా భూములు సేద్యం చేసుకొనే దుకు పోతుండేవారు. కాని వారి అవసరాలు చెప్పవలసి గానుండా ఉండేవి. అందుల్లో వారు యీ సేద్యాన్ని వదిలి మళ్ళీ తమ స్వస్థలాలకు చేరుకొంటుండేవారు

సోవియట్ ప్రభుత్వంలో పెద యెత్తున వ్యవసాయ క్షేత్రాలు స్థాపించి చేయడి. వాటికి కర్ర, వింతమైన యంత్రాలు సరఫరా చేయబడినప్పుడు మాత్రమే సువిశాలమైన యీ భూములను సేద్యంలోకి తేవడం సాధ్య మయింది.

1954 లో సోవియట్ దేశ కమ్యూనిస్టు పార్టీ, ఎస్ ఎస్, కృష్ణేవ్ పోర్టాహంలో చేసిన తీర్మానాన్ను మేరకు సరిగా బీడు భూముల సేద్యం పెద్ద యెత్తున ప్రారంభించబడింది. లక్షలకొంది కార్మికులు, సమిసి వ్యవసాయి రైతులు, ఇంజనీర్లు, వ్యవసాయం ప్రవీణులు-పురుషులు స్త్రీలు కూడా-ఇష్టమండెసిన యీ కృషిలో పాల్గొంటున్నారు. బీడు భూముల సేద్యంలో జయాలు సాధించటానికి 350,000 మందికి పైగా యువక దేశ భక్తులు వెళ్ళారు.

మనిషాలమైన కజకస్తాన్ వెస్టేజ, సైబీరియా, ఒల్గా నదీ తీరాలు, తరిక్ష ప్రాంతాల్లో కొద్ది కాలంలో 41.8 మిలియన్ హెక్టర్ల భూమి కొత్తగా సేద్యంలోకి తీసుకొని రాబడింది.

దేశం పోషణకు వస్తుతి పారిశ్రామిక రంగంలోనే మూలంగా ఇలాంటి బ్రహ్మాండమైన కృషి సాధ్యమయింది. సోవియట్ పరిశ్రమలు బీడు భూముల సేద్యంకోసం అత్యావసరమైన ప్రథమ తరగతి యంత్రాలను సరఫరా చేశాయి బీడు భూముల సేద్యం ప్రారంభ మయిన మూడున పత్సరాల్లోనే ఇక్కడి ప్రభుత్వవ్యవసాయ క్షేత్రాలు 136 000 ట్రాక్టర్లు (15 హార్స్‌పవర్ లెక్కలో) 55,000 హార్వెస్టింగ్ కంబైన్సు 89,000 గ్రెయిన్ డ్రిల్లులు, 28,000 డిస్కుహారోలు 15,000 లారీలు, 1,700 సంచార విద్యుత్ కేంద్రాలు చేకూర్చిపెట్టాయి.

సేద్యం చేయటానికి బీడుభూములకు వచ్చిన వారికి మంచిసౌకర్యాలు మేర్పాటు చేయబడ్డాయి నివాసగృహాలు, క్లబ్బులు, సినిమాహాళ్లు, స్టేడియంలు, పాఠ్యపుస్తకాలు మరియు విద్యాసంస్థలు ఏర్పడ్డాయి.

ఒక్కొక్క దాన్ని కింద మూడు 30,000 హెక్టర్లు, అంతకంటే ఎక్కువ భూమికూడా ఉన్న వందలకొలది ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలు స్థాపించబడ్డాయి. ఆ ప్రాంతాల్లో అనేక వైజ్ఞానిక సంస్థలు ఏర్పాటు చేయబడ్డాయి తత్ప్రాంతాలకు వందలకొలది కిలోమీటరు పొడవు గల కొత్త రైల్వేలైను వేయబడ్డాయి.

1954 అంతంలో కజకస్తాన్‌లోని పావ్లోదార్ మండలంలో పెలకోల్పు అనిన మొట్టమొదటి ప్రభుత్వవ్యవసాయ క్షేత్రాలలోనే ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రం ఒకటి ఈ కొద్ది సంవత్సరాలలోనే ఇది బహుమండమైన వ్యవసాయ క్షేత్రంగా రూపొందింది. ఈ వ్యవసాయ క్షేత్రంలో 40,000 హెక్టర్ల భూమి సేద్యం చేయబడుతున్నది దీనికి 100 ట్రాక్టర్లు 120 గ్రెయిన్ హార్వెస్టర్లుగా కంబైనులు అనేక యితరయంత్రాలు ఉన్నాయి ఇది ప్రభుత్వానికి సాలీనా 16,000 టన్నుల ధాన్యాన్ని అమ్ముతుంది. రాబోయే కొద్దిసంవత్సరాల్లో యీ వ్యవసాయ క్షేత్రంనకు సంబంధ మరికూడా బహుముఖంగా వృద్ధి చేయబోతున్నది మిమ్మల్నదు ఎనులన్ని మరింత ఆధునికమైన యంత్రాలతో జరుపబడుతాయి.

ఈ ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రంలో పని చేసే వారి సంఖ్య కూడా బాగా పెరుగుతున్నది ప్రస్తుతం ఇక్కడ పెయ్యి మంది ఉంటున్నారు విద్యుచ్ఛక్తి, రేడియో పాఠశాలలు, క్లిన్కు, బాలవాడి, పవం, భోజనశాలలు, లేబరీ మొదలైన వసతులన్నీ ఉన్నాయి.

సోవియట్ దేశంలో బీడు భూముల సేద్యంవల్ల ముఖ్యమైన కొత్త ధాన్యపు ప్రాతిపదిక ఏర్పడింది దేశంలో ఉత్పత్తి అవుతున్న ధాన్యంలో 40 శాతం బీడు భూముల సేద్యంద్వారా లభిస్తున్నది ఈ భూములనుండి దేశానికి 1954 1960 మధ్య అదనంగా 103 మిలియన్ టన్నుల ధాన్యం లభించింది.

బీడు భూముల సేద్యానికి సోవియట్ ప్రభుత్వం 4,400 మిలియన్ రూబుల్సు వెచ్చించింది. గాని యీ మొత్తం ధాన్యాన్ని అమ్మటంవల్ల 7,600 మిలియన్ రూబుల్సు రూపంలో తిరిగి వచ్చింది, అనగా 3,200 మిలియన్ రూబుల్స్ లాభంకూడా వచ్చిందన్నమాట.

ఆకాశవాణి

బుధవారం 7.2.62

హైదరాబాద్-ఎ

405.4 మీ (640 కిలోసై)

ఉ 6-30 మ వార్త 6.35 కర్ణాటకసంగీతం 6.55 కార్యక్రమవివరణ 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత కచేరి 7.30 టి. టి. పద్మనాభన్ 8.00 ఆంగ్లమున వార్తలు 8.15 హిందీలో వార్తలు 8.30 హిందూస్తానీ సంగీత కచేరి 8.45 ప్రసార సమాప్తి

సా 11.40 ఉన్నత పాఠశాలలకు 12.10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12.30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే) 1.00 మహిళా సమాజం 1.30 వాణీజాన్ అయ్యర్ 1.50 తెలుగులో వార్తలు, 2.00 హైదరాబాద్ బి-బిలో 2.10 ఉర్దూలో వార్తలు 2.20 హైదరాబాద్ బి బిలో 2.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

6.00 ప్రాథమిక ప్రసారము 6.05 సాంతియ వార్తలు 6.15 కదంబ కార్యక్రమము (ఉర్దూ) 7.00 తెలుగులో వార్తలు 7.15 అదాన్ ప్రదాన్ 7.30 శోకులు కోరిన పాటలు 8.00 నాటిక (విజయవాడ నుండి రిలే) 8.30 పి తువ్వస్వామి కవియొలిన్ 9.00 ఆంగ్లమున వార్తలు 9.15 ఉర్దూలో వార్తలు 9.50 నాణ్యతాన్ అయ్యర్ 10.10 శంకరాన్ : పిళ్లై 10.30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ 6.30 హైదరాబాద్ ఎ వలె 7.45 ప్రసార సమాప్తి.

(ప్రసారము 1 (తరువాయి)

49.02 మీ (6120 కిలోసై)

8.00 హైదరాబాదు ఎ వలె 8.45 ప్రసార సమాప్తి.

42.92 మీ (7140 కిలోసై)

సా 11.40 హైదరాబాద్ ఎ వలె 12.10 వేణు శ్రీరామశాస్త్రి : పయొలిన్ 12.30 హైదరాబాద్ ఎ వలె 2.00 టి. జి పద్మనాభన్ 2.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా 6.00 హైదరాబాద్ ఎ వలె 6.15 గ్రామస్థుల కార్యక్రమము 7.00 తెలుగులో వార్తలు 7.15 గ్రామస్థుల కార్యక్రమము 7.30 హైదరాబాద్ ఎ వలె 9.15 సంగీత నాటక గీతాలు 9.30 హైదరా

డామన్ అభివృద్ధికి మౌలిక పథకం

—:(O):—

త్వరలో అమలు చేస్తామని జనరల్ కాండెత్ ప్రకటన

డామన్, ఫిబ్రవరి 5

డామన్ అభివృద్ధికై ఒక ప్రాథమిక పథకాన్ని రూపొందిస్తున్నట్టు గోవా దయ్యూ డామన్ల మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ కాండెత్ నిన్న ఇక్కడ, తెలియజేశారు. ఈ పథకాన్ని త్వరలోనే అమలు చేస్తామని కూడా ఆయన అన్నారు.

మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ కాండెత్, తన ప్రత్యేక సలహాదారు శ్రీ జి. కె. హ తూతోను, వసూరాన సలహాదారు శ్రీ హెచ్, జె. డి. జెన్వాంత్ మరి నిన్నటిదినం డామన్‌కు విమానంలో వచ్చి-నప్పుడు, పత్రికా విలేకరులు గోషిలో మాట్లాడుతూ పైవిధంగా తెలియజేశారు.

డామన్‌లోని పారిశ్రామికులు కొత్త పరిశ్రమలు ప్రారంభించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బయటి నుంచి వచ్చి డామన్‌లో పరిశ్రమలను స్థాపించదలచిన వారి ప్రతిపాదనలను కూడా తాము పరిశీలించగలమని అయన అన్నారు.

విద్యారంగంలో ముందడుగు

భారత ప్రభుత్వ కృషి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5

1947 లో భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చేటాటికి విద్యా సౌకర్యాలేవి. విద్యా ప్రమాణాలేమి లో అసంతృప్తికరంగా వున్నాయి. అందువల్ల భారత ప్రభుత్వం విద్యావిస్తరణ కృషితోజాతీయ అవసరాలను తగినట్లుగా విద్యా ప్రమాణాల పెంపుదల కృషిని ఒకేసారి నిర్వహించడానికి ముందడుగు వేసింది.

1947 లో దిగువ ప్రాథమిక విద్యా దశలో 6 11 సంవత్సరాల వయోవర్గానికి చెందిన వారిలో 14 మిలియన్ల మంది అంటే 36 శాతం చదువుకుంటున్నారు. ఎగువ ప్రాథమిక విద్యాదశలో 11-14 సంవత్సరాల వయోవర్గానికి చెందినవారిలో 3 మిలియన్ల మంది లేక 9 శాతం వున్నారు. ఇప్పుడు 6-21 సంవత్సరాల మధ్య వయసుగల విద్యార్థుల సంఖ్య 34 మిలియన్లకు 11 14 సంవత్సరాల మధ్యవయస్సుగల వారి సంఖ్య 6 మిలియన్లకు పెరిగాయి.

తృతీయ సంవత్సర ప్రణాళిక అంతకు మొదటి వర్గం విద్యార్థుల సంఖ్య 50 మిలియన్లకూ, రెండవ వర్గం విద్యార్థుల సంఖ్య 40 మిలియన్లకూ పెరిగాయి.

సెకండరీ విద్యా దశలో పాఠశాలల సంఖ్య 1947 లో 5300 నాకా 1961 లో వాటి సంఖ్య 16,600 కు పెరిగింది. 1966 నాటికి 21,800 కు పెరిగాయి. సెకండరీ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 1947 లో 870 000కాగా 1966 నాటికి 34 లక్షలకు పెరిగింది.

విశ్వవిద్యాలయ దశలో విస్తరణ కార్యక్రమాలు మరింత హెచ్చుగా వున్నాయి విశ్వవిద్యాలయాల సంఖ్య 1957 లో 19 కాగా 1961 లో 46 కు పెరిగాయి. 1966 నాటికి 61 కాగలవు

ఉన్నత విద్యా సంస్థల సంఖ్య 1947 లో 600 కాగా 1961 లో 3000 కు పెరిగాయి. విశ్వవిద్యాలయాల సంఖ్య 1947 లో 256,000 కాగా ఇప్పుడు 10 లక్షలకు పైగా వున్నది. 1966 నాటికి 17 లక్షలకు పెరుగగలదు.

దేశంలోని విద్యా సంస్థల సంఖ్య 1947 లో 218000 కాగా 1961 లో 460 000 కు పెరిగాయి. మొత్తం విద్యావ్యయం 1947 లో కు 671 మిలియన్లుకాగా 1961 లో రు. 3000 మిలియన్లకు పెరిగింది.

ఇలాటి బృహత్తర విస్తరణ భారత దేశ విద్యాచరిత్రలో ఇంతకుముందెన్నడూ లేదు.

ఇదికూడా జాతీయ వాంఛలకనుగుణంగా లేదు. పశ్చిమదేశాలలో పోలిస్తే భారత దేశం ఇంకా చాలా వెనకబడివున్నదనే చెప్పాలి.

ఎన్నాళ్లగానో ఎదిస్థితులలో పోలిస్తే ఇప్పుడు భారతదేశం మేలురకం అధ్యాపకులను సమకూర్చుకుని. అధ్యాపకులీలను ముఖ్యంగా విశ్వవిద్యాలయ అధ్యాపకుల జీతాలు ఎక్కువచేసి, సెకండరీ విద్యా కోర్సులను కొంతవరకు మార్చుచేసి పరిశోధనలు, పోస్టు గ్రాజుయేటు కోర్సుల విషయం లో సౌకర్యాలను పెంపొందించిన.

సార్వజనీనత త్వరలో పరిశ్రమలను పెంపొందించాలన్న లక్ష్యాలకనుగుణంగా గత వత్సరాల్లో సాంకేతిక విద్యకు ప్రాధాన్యత ప్రాధాన్యం ఇవ్వబడింది. 1947లో డిగ్రీ ఇంజినీరింగు కోర్సులుగల కళాశాలలు 38, డిప్లొమా కోర్సులు గల విద్యా సంస్థలు 68 వుండేవి. వాటి సంఖ్య యీనాడు వరసగా 100, 1966 పెరిగాయి.

తృతీయ ప్రణాళికాకాలం అంతకు ఇంజినీరింగు లో డిగ్రీకోర్సులుగల కళాశాలల సంఖ్య 117. డిప్లొమా తరగతులు విద్యా సంస్థల సంఖ్య 268కు పెరుగగలవు.

కామన్వెల్త్ ప్రధానుల సమావేశం

ఈ ఏడాదిలో ఏర్పాటుచేయడానికి పథకాలేవీ లేవట

లండన్, ఫిబ్రవరి 5

ఈ ఏడాది కామన్వెల్త్ సమావేశాన్ని ఏరాటుచేసే పథకాలేవీ లేవని బ్రిటిష్ ప్రభుత్వ ఎతినిధి ఒకరు నేడు కామన్వెల్త్ జర్నలిస్టు వర్గాలకు తెలిపారు. ఈ ప్రకటన జర్నలిస్టు వర్గాలలో ఆశ్చర్యంకలగజేసింది.

కర్నూలుకళాశాల విద్యార్థులసమ్మె

నాయకులచేయి కూడా దాటిపోయిన వైనం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 5

నమూదు రెండుమాసాలముందే కొనసాగుతున్న కర్నూలుకళాశాల విద్యార్థుల సమ్మె విద్యార్థినాయకుల చేతులమీదుగా దాటిపోయినట్లు నేడిక్కడకు చేరినఅధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

సమ్మె విరమించి తరగతులకు హాజరు కావలసిందని గత శనివారంనాడు విద్యార్థి నాయకులు ఒకనిర్ణయానికి వచ్చినట్లు వారు ఆదివారం విలేకరులతో చెప్పారు. కాని విద్యార్థులు ఆ నిర్ణయాన్ని పెడచెవినిపెట్టి కళాశాలకు హాజరుకాలేదని అక్కడినుంచి అందిన సమాచారం వల్ల తెలుస్తున్నది.

విద్యార్థులు తమ సమ్మెను విరమించాలనీ, అదిజరిగిన అనంతరం శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటి వైస్‌చాన్సలర్ వారి కోర్కెలను సానుభూతితో పరిశీలిస్తామని కర్నూలుజిల్లా కలెక్టరు ఇచ్చిన అభయాన్ని కూడా వారు నిరాకరించారు.

విద్యార్థుల నిర్బంధత్వం దృష్ట్యా కళాశాల వారి వంతిషతులను పరామర్శించి పరిస్థితి తెలిపారు.

తిరిగినంతరక్షణ కలిసి పే తమవిద్యార్థులు కళాశాలకు వంపడానికి కొంతమంది సంరక్షకులు అంగీకరించారు.

ప్రభుత్వమహిళా కళాశాల విద్యార్థినుల మాతల మామూలుగానే తరగతులకు హాజరవుతున్నారు.

హింపాదర్యతకు పూనుకోమని ప్రేరేపించి నెలాఖరు విద్యార్థులను 11మందిని అరెస్టుచేసి, తామిస్తుపై పడదలచేసినట్టు తెలుస్తున్నది.

అనంతపురంలో కళాశాల విద్యార్థులందరూ తరగతులకు హాజరయ్యారు. అక్కడ 144వ సెక్షను ఇంకా అమలులోనే ఉన్నది. పరిస్థితి ప్రశాంతంగా ఉన్నది.

ఎదనవరి బి. టి. కళాశాల, తిరుపతి కళాశాలలకు విద్యార్థులు మామూలుగానే హాజరవుతున్నట్లు తెలుస్తున్నది.

క్షయవ్యాధి నిర్మూలన కృషిలో 'అలక్ష్యం తగదు'

శ్రీ పి. వి. బెంజమిన్ ఉద్ఘాటన

హైదరాబాద్, ఫిబ్రవరి 5

క్షయ నిర్మూలన కార్యక్రమం చిత్తశుద్ధితో జరిగితే కొనసాగితే మరో శతాబ్దానికి కూడ లక్ష్యసిద్ధి చేకూరదని భారత ప్రభుత్వ క్షయ నిర్మూలన సలహాదారు డాక్టర్ పి.వి. బెంజమిన్ నేడిక్కడ అన్నారు.

క్షయ వ్యాధి పై ఇక్కడ రీజినల్ కోర్సులో శిక్షణ పొందుతూ పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థుల నుద్దేశిస్తూ దేశంలో ఈ నాడు 60 లక్షలమంది క్షయరోగులు ఉన్నారని, అందులో 20 లక్షలమందికి తీవ్రంగా ఉన్నదని, తద్వారా ఈ వ్యాధి మరింత పోషిస్తున్నదని, అన్నారు.

కమ్యూనిటీ ప్రాజెక్టులలోని ప్రజారోగ్య శాఖ సిబ్బంది ఈ నిర్మూలనలో ప్రముఖ పాత్ర వహించవచ్చునన్నారు.

రైలుపై అల్జీరియన్ అతివాదుల కాల్పులు

ఏడుగురికి గాయాలు

అల్జీర్స్, ఫిబ్రవరి 5

ఇక్కడికి 40 మైళ్ల దూరంలో ఉన్న రోవర్ నాయిర్ హాల్ట్ కేంద్రానికి పోర సిబ్బంది తీసుకుని వెడుతున్న ఆలోరెస్ ఫ్రెయిట్‌పై ఒక కారులోనుంచి అతివాదులు మెషిన్ గనులతో కాల్పులు జరుపగా ఏడుగురు ప్రయాణీకులు గాయపడ్డారు.

నేటిరాత్రి ఫ్రెంచి అధ్యక్షుడు జనరల్ డిగాల్ రేడియో పెరిజిన్‌లో చేయనున్న ప్రసంగాన్ని ఎవ్వరూ వినకుండా విద్యుచ్ఛక్తి సరఫరా నిలివేయుటానికి విద్యుచ్ఛక్తి సిబ్బంది సమ్మె జరిపినట్టు సంబంధపడిన ఇక్కడ వినంకులు ప్రకటించిన.

ఇంత భేదినా డిగాల్ ప్రసంగం ప్రసారమైన సమయంలో అది ఎవ్వరికీ వినవద్దకుండా కిటికీ తలుపులు తెరచి కుంటిలు, గిన్నెలు డబ్బాలపై "అల్జీరియా ఫ్రాంకాయిస్" గీతం రాగానికి వరిబాటే విధంగా వాయించాలని రహస్య పైపికి వంస అల్జీరియా ప్రజలను కోరినది.

అదేరోజు డిగాల్ ప్రసంగం ఈ రోజు మధ్యాహ్నం రికార్డు చేశారు. దీనిని జెట్ విమానంలో అల్జీరియాకు పంపుతున్నారు.

డాక్టర్ ఫ్లెన్‌కు తీవ్ర గాయాలు

నేడు కొంతమంది ముస్లిములు గాలర్తీ సమాఖ్య మాజీఅధ్యక్షుడు డాక్టర్ బయోక్రీకు ఫ్లెన్ ఆస్పత్రిలోకి ప్రవేశించి ఆయనపై కాల్పులు జరపి తీవ్రంగా గాయపరచారు.

అల్జీర్స్ నివ్వర్తనలో మరో యూరోపియన్‌ను గాయపరచారు.

సృజనాత్మక రచనలకు యేటా బహుమతులు

సాహిత్య ఎకాడమీ ఇవ్వటం సమంజసమని సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 5

ఆమేడు వెలువడిన సృజనాత్మక రచనలలో ఉత్తమమైన వాటికి ఆంధ్ర రాష్ట్ర సాహిత్య ఎకాడమి బహుమతులను ఇవ్వాలని ఆంధ్రభూమి న్యూస్ ఎడిటర్ శ్రీ వి. యస్ సర్దారాచారి నేడిక్కడ సూచించారు.

గత రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా "కళాసేవ" విశ్వహిందూ అ తిర్ కళాశాల పత్రిత్య వ్యాస రచనల పోటీ గెలుపొందినవారికి బహుమతుల ప్రదానం చేసే విమిత్తం నేడు సాంస్కృతిక దేవరాంధ్ర భాషా నిలయంలో శ్రీ దేవులపల్లి రామానుజరావు అధ్యక్షతన సభ జరిగింది.

ఈ సభ (ఎస్ గిస్తూ రాష్ట్ర సాహిత్య ఎకాడమీ ప్రమేయం ఒక అ శాన్ని ప్రకటించి వాటిపై పోటికి వచ్చిన రచనలలో ఉత్తమమైన వాటి బహుమతులను ఇస్తున్నదనీ, శ్రీ సర్దారాచారి పేర్కొన్నారు. సర్దేశ అంశాలపై రచనల పోటీని నిర్వహించాలనికి అంగీకరిస్తేనే, ప్రత్యేక రచయితలు తమ ఈ పోటీలపట్ల ఆసక్తులుగా ఉండే అవకాశం ఉన్నదని అన్నారు.

సాహిత్య వాగ్గేయకారుల జయంతి సందర్భం కొనసాగుతున్న కర్నూలుకళాశాల విద్యార్థి ఎయిక్షులు ఒకనిర్ణయం చేశారనీ కాని విద్యార్థులు ఆ నిర్ణయాన్ని పెడచెవినిపెట్టి కళాశాలకు హాజరుకాలేదనీ అక్కడినుంచి అచ్చినవార్తలవల్ల తెలుస్తున్నది.

విద్యార్థులకు తమ సమ్మెను విరమించాలనీ, అదిజరిగిన అనంతరం శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటి వైస్‌చాన్సలర్ వారి కోర్కెలను సానుభూతితో పరిశీలిస్తామని కర్నూలుజిల్లా కలెక్టరు ఇచ్చిన అభయాన్ని కూడా వారు నిరాకరించారు.

విద్యార్థుల నిర్బంధత్వం దృష్ట్యా కళాశాల వారి వంతిషతులను పరామర్శించి పరిస్థితి తెలిపారు.

తిరిగినంతరక్షణ కలిసి పే తమవిద్యార్థులు కళాశాలకు వంపడానికి కొంతమంది సంరక్షకులు అంగీకరించారు.

ప్రభుత్వమహిళా కళాశాల విద్యార్థినుల మాతల మామూలుగానే తరగతులకు హాజరవుతున్నారు.

హింపాదర్యతకు పూనుకోమని ప్రేరేపించి నెలాఖరు విద్యార్థులను 11మందిని అరెస్టుచేసి, తామిస్తుపై పడదలచేసినట్టు తెలుస్తున్నది.

అనంతపురంలో కళాశాల విద్యార్థులందరూ తరగతులకు హాజరయ్యారు. అక్కడ 144వ సెక్షను ఇంకా అమలులోనే ఉన్నది. పరిస్థితి ప్రశాంతంగా ఉన్నది.

ఎదనవరి బి. టి. కళాశాల, తిరుపతి కళాశాలకు విద్యార్థులు మామూలుగానే హాజరవుతున్నట్లు తెలుస్తున్నది.

పాండిచ్చేరి బాంకో మాజీ సిబ్బందికి ఉద్యోగాలు

నూతన స్కేల్సుపట్ల అసంతృప్తి

పాండిచ్చేరి, ఫిబ్రవరి 5

బాంకో నేషనల్ ఉద్యోగి మేరినోలోని గుమాస్తాలు, టైపిస్టులు మొదలుగల మాజీ ఉద్యోగులు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది పే స్కేలు పై పనిచేయడానికి అంగీకరిస్తే వారిని నియమించడం జరుగుతుందని నేడిక్కడ వెల్లడయింది.

పాండిచ్చేరిలోని బాంకో బ్రాంచిల సిబ్బంది కంతటికీ నూతనోద్యోగాలను ఇవ్వజూచి వప్పుటకి నూతన స్కేల్సుపై ఎనిపేయడానికి వారు అంగీకరిలుచేసినట్టు తెలుస్తున్నది.

బాంకో నేషనల్ శాఖల వాస్తవితిలోనూ, మొత్తం 126 మంది ఉద్యోగులున్నారు. వారు కాక తక్కువ తరగతి సిబ్బంది మరో 10 మంది ఉన్నారు.

బ్రిటిష్ విదేశాంగ మంత్రిపై అభినందన తీర్మానం ప్రతిపాదన

—:(O):—

సమితి విమర్శించడం తీవ్రవిషయమని గెయిట్‌స్కేల్ విమర్శ

లండన్, ఫిబ్రవరి 5

ఐక్యరాజ్యసమితిని విమర్శిస్తూ బ్రిటిష్ విదేశాంగమంత్రి లార్డ్ హోం ఇటీవలచేసిన ఒక ప్రసంగాన్ని పురస్కరించుకొని ప్రతిపక్షమైన లేబర్ పార్టినాయకుడు గెయిట్‌స్కేల్ నేడు కామన్స్ సభలో అభినందన తీర్మానాన్ని ప్రతిపాదించారు

సమితిపట్ల ప్రభుత్వం ఇటీవల వ్యవహరించిన దోరణికి లార్డ్ హోమ్ ప్రసంగం సరాక్షి అని గెయిట్‌స్కేల్ అన్నారు.

గోవాపై ఇండియా సైనిక చర్య జరపటాన్ని క్షమించి తీర్మానానికి అనుకూలంగా భద్రతా మండలిలో విపక్ష దేశాలతోటి చేయాలన్న ఉపదేశాన్ని పేర్కొంటూ లార్డ్ హోమ్ గత డిసెంబర్ 28వ తేదీన చెరిక్-అనే.బ్రీడ్ ప్రసంగంలో సమితి నిశితంగా విమర్శించారు.

ఆ ప్రసంగంలో సమితి సభ్యులలో అధిక సంఖ్యాకులను దుర్యోధనటం జరిగినదనీ, సమితికి ప్రధాన వ్యతిరేకులైన పోర్చుగీస్ ప్రధాని సాలాజార్, రొడీషియా ప్రధాని వెర్వోర్డ్ వారిపట్ల హస్తం ప్రకటించారని గెయిట్‌స్కేల్ పేర్కొన్నారు.

నేడు కామన్స్ సభ తమవంతులో ప్రేక్షకుల గాలరీలు క్రిక్కిరిసిపోయినవి. సర్ విన్‌స్టన్ చర్చిల్ తన మామూలు స్థానంలో అసీనులైనారు. కామన్స్ సభ్యుడుకాని లార్డ్‌హోమ్, లార్డ్‌గేలర్‌కీలు కూర్చున్నారు.

హోమ్ ప్రసంగంలో అరింట ఐదు పాళ్ళు సమితిపై రద ఒక పాలు మాత్రం బ్రిటన్ సమితిలో పక్ష దేశాలుగా వెండుకు కొనసాగాలో వివరించటానికి ఉపయోగించటం జరిగిందని గెయిట్‌స్కేల్ అన్నారు.

"ఒకరిని కిందపడిగొట్టి, తదుపరి లేవదీసి గుడ్డలపై దుమ్ముదులిపి కరచాలనం చేయటంలో ఆ తత్వ్యం ధోరణంలోని చెడు తరుగుకాదు అని గెయిట్‌స్కేల్ అనగా లేబర్‌పార్టి సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

ఆ ప్రసంగం పోర్టుపోవిదనే వాదాన్ని తోపిపుచ్చుతూ, లార్డ్‌హోమ్ కాంగోలో అనాచక పరిస్థితులను గూర్చి పేర్కొన్నారు కాని, ఆ దేశ సజలను స్వాతంత్ర్యానికై సన్నద్ధం చేయటంలో బెల్జియం వైఫల్యాన్ని ప్రస్తావించనే లేదని, అయన అన్నారు.

గోవా విమోచనకై ఇండియా చర్యను సమర్థించాలికై అంత కాలాన్ని విమర్శించి, ఎలసలపై పోర్చుగీసు దమన నీతిని ప్రస్తావించని ప్రసంగ విజ్ఞతితో ఉన్నదని ఎలా అనగలరు అని ఆయన ప్రశ్నించారు.

సూర్యనారాయణమ్మ హత్యకేసు :

"ప్రాసిక్యూషన్ సాక్షులు చెప్పినవన్నీ అబద్ధాలే"

—:(O):—

నిందితుడు చెన్నయ్య ప్రకటన :

సికింద్రాబాదు ఫిబ్రవరి 5

విజయనగర్ కాలనీ హత్యకేసులో ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి శ్రీ ఓబుల్ రెడ్డి నమక్షాన నేడుజరిగిన విచారణ సందర్భంలో నిందితుడైన సి. ఐ. డి పోలీసు బాంచి మాజీ హెడ్ కానిస్టేబిలి టి, చెన్నయ్య సూర్యనారాయణమ్మ హత్యమనుగురించి తన కేమి తెలియదని చెప్పాడు.

అరగంట కళాళ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ అయ్యపురాజు భార్య శ్రీమతి సూర్యనారాయణమ్మ హత్యకేసుకై దరాప్తు జరిపిన జిల్లా పోలీస్ సూపరింటెండెంటు శ్రీ రామచంద్రప్పను, ముదాయి అరపు న్యాయవాది క్రాస్ ఎగామిన్ చేశారు.

ముద్దాయి తరపు న్యాయవాది శ్రీ ఎ. వి రామానుజం క్రాస్ పరీక్షలో చేసిన ప్రశ్నకు సమాధానం శ్రీ రామచంద్రప్ చేస్తు అనగా ధర్మాసనాధ్యక్షుల్లో మూడు మాసాల పాటు స్కాట్లండ్ యార్డులో శిక్షణ పొందానని, రాష్ట్రపతి బహుమతికూడా తనకు లభించినదని తెలిపాడు.

"డక్కన్ క్రానికిల్" పేపరుకు తాను చదా దాసను కాదనీ, అప్పుడప్పుడు మాత్రం చదువుతూ ఉంటనని. కాగన పత్రలో ఈ హత్యపై ప్రశ్న వచ్చినట్టు కాని, దానికి ముఖ్యమంత్రి సమాధానం చెప్పినట్టు కానీ తనకుతెలియదనీ శ్రీ రామచంద్రప్ మరో ప్రశ్నకు సమాధానమిచ్చారు.

కోఠిలోని కనడిలో ఉండి నగర ఏడవ మేజిస్ట్రేటు ఎదుట డిసెంబరు 10, 14 తేదీలలో నిందితుడు హాజరు పరుచ బడ్డప్పుడు నేను అక్కడే ఉన్నానని జవాబిచ్చాడు.

మేజిస్ట్రేటు సమక్షంలో ముదాయి తన మోము ఆ గీకరిస్తూ వాజ్జాలను ఇచ్చినప్పుడు అక్కడ ఉన్నారా అని అడిగిన ప్రశ్నకు శ్రీ రామచంద్రప్ లేనని జవాబిచ్చాడు.

క్రయిమ్ బ్రాంచి మావరిలిటింగెంటు ఉత్తర్వు అనుసరించి డిసెంబరు 8 వ తేదీ మధ్యాహ్నం తాను ఇన్‌స్పెక్టర్ లతీఫ్ అహ్మద్ నుంచి దర్యాప్తు చేపట్టా వన్నారు. ఈ హత్య కేసులో దర్యాప్తు జరిపేందుకై డిసెంబరు 10 వ తేదీ ఉదయం గం. 9లకు తాను డి. ఎస్. పి. సూర్యారావు ఇంటికి వెళ్ళానని. శ్రీ అయ్యపురాజును గురించి కూడా అడిగానని కాని ఆ సమయంలో వారిరువురూ ఇంటివద్ద లేరని శ్రీ రామచంద్రప్ తెలిపారు.

నిందితుడు డిసెంబరు 8 వ అత్తమ్మ అయ్యాడనడం యదార్థం కాదన్నాడు. డిసెంబరు 10వ తేదీ ఉదయం ముదాయిని తన ఇంటికి పిలిపించి, ఎందనామా జరిపే సందర్భంలో ఈ విధంగా నా బ్రమ్మలం ఇమ్మని వత్తిడి చేశానని కూడా పరికాదని శ్రీ రామచంద్రప్ తెలిపారు.

క్రాస్ పరీక్ష తర్వాత, న్యాయమూర్తి, నిందితుని 75 ప్రశ్నలు అడిగారు. డిసెంబర్ 6వ తేదీన సూర్యనారాయణమ్మను మొదట బాత్ రూంలో పొడిచినట్లు సిటీ మేజిస్ట్రేటు ముందు ఇచ్చిన వాంగ్మూలంలో నేరం ఒప్పుకోలు, ప్రకటన సగంలతో కూడిన మూటను ప్రస్తావించిన విషయంలో నందమామా సాక్షుల ముందు చదివిన ఎకటన బుక్ వప్పలతో కూడిన గోనెసంచి హుస్సేన్ సాగర్ చెరువులో పారవేయటం, షర్ట్ లాల్ వర్ణ తాకటుపెట్టి బరాలను కడిపించడం, బుష్ షర్టుధరించిన వ్యక్తిగా రామారావును చూపించడం తనకు కత్తి, అమ్మిన వ్యక్తిగా కతియాడ్ బ్రాత్రి అలోవి నౌకరు ఖుర్రవాడిని చూపటం, తనకు పిమేంట్ అమ్మినటిగా మరొ వ్యక్తిని చూపటం, చేతగాయానికి చికిత్స చేసిన వాడుగా వెంకటగుట్ట అనువతిలోని కాంపౌండరును, ఆయాను చూపటం, వారిలో కాంపౌండర్ నిందితుని పేరు నమోదు యట. ఆయా కిట్టుకిట్టడం విషయం ఏమి చెబుతావు నిందితుని ప్రశ్నించారు.

పైన పేర్కొన్న సంఘటన లన్నిటిని నిందితుడు నిరాకరిస్తూ అవన్నీ అసత్యం అని అన్నాడు.

తనను డిసెంబర్ 8 వ తేదీన అరెస్టు చేశారనీ, పెట్టెలు ప్రశ్నలు అడిగి పట్ట ఇనస్పెక్టర్లు తనను నిందించారనీ, కూడా నిందితుడు చెన్నయ్య పేర్కొన్నాడు శ్రీరామచంద్రప్ కోరినట్టుగా చెప్పవలసిందిగా తనను అడిగారనీ. ఆయన తనను కాపాడగలనని వాగ్దానం చేసారనీ నిందితుడు పేర్కొన్నాడు. నిందితుని పక్షాన పాటులెవరైనా సాక్షులు అని వ్యయమూర్తి ప్రశ్నించగా లేనని తాను ఎవరినీ పరిక్షించే దుకు సంసిద్ధంగా లేనని నిందితుడు అన్నాడు.

అల్జీరియా భవిష్యత్తుపై రహస్య చర్చలు

యూరపియన్ల రక్షణ హామీలపై అంగీకారం కుదిరినదట

పారిస్, ఫిబ్రవరి 5

ఫ్రాన్స్ అధ్యక్షుడు డిగాల్ పెరిజిన్ ప్రసంగాన్ని నేడు రికార్డుచేసి, దానిని అల్జీర్స్‌కు విమానాలు వంపుతున్నారు.

అల్జీరియా జాతీయవాదులతో జరుపుతున్న రహస్య చర్చలలో మరి కొన్ని వివాదాంశాలున్నప్పటికి వరిష్కారం కాలేదని, కాని అవేళంలో అల్పసంఖ్యాక యూరపియన్ల విషయంలో కొన్ని హామీలను పొందటం జరిగినదనీ ప్రభుత్వానికి వప్పినహితులైనవారు పేర్కొంటున్నారు. ఈ హామీలను అల్జీరియా ప్రవాస ప్రభుత్వం ధృవీకరించవలసి ఉన్నది.

అల్జీరియాలో యుద్ధ విరమణకు, స్వయం నిర్ణయాధికారంపై ఓటింగ్ జరపటానికి మధ్య కాలంలో ప్రభుత్వ సెన్యాలలో కొంతభాగం అక్కడ ఉంచే విషయంలో అంగీకారం కుదిరినది.

అల్జీరియాలో ఏర్పడనున్న ప్రతినిధుల సభలలో యూరపియన్ల ప్రాతినిధ్యం శాతం విషయంలోకూడా అంగీకారం కుదిరినది.

మిర్యాలగూడాలో కమ్యూనిస్టు అభ్యర్థి పర్యటన

హైదరాబాదు, ఫిబ్రవరి 5

మిర్యాలగూడ పార్లమెంటు నియోజకవర్గంలో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి శ్రీ వి. లక్ష్మీదాసు నల్గొండ, దేవరకొండ వైద్యమూరు, అచ్చంపేట, కల్వకుర్తి మొదలైన గ్రామాలలో పర్యటించారు.

సాంఘిక విజ్ఞానంలో ప్రాథమిక పరిశోధనలు

న్యూఢిల్లీ, జనవరి 5

సాంఘికశాస్త్రం సాంస్కృతిక విషయాలలో ప్రాథమిక పరిశోధన చేసే వ్యక్తులకు గ్రాంటు మంజూరు చేయడానికి భారత ప్రభుత్వం ఒక పథకం రూపొందించింది. ఈ పథకం క్రింద పరిశోధకులకు అవసరమయ్యే సాధన సంపత్తి, పరికరాలను ఇతర సామగ్రులను కొనుగోలు చేయడానికి కూడా ధన సహాయం చేస్తారు. వైద్య, సాంకేతికశాస్త్రం, విద్య, వాణిజ్యం శాస్త్రాల అధ్యయనానికి యీ పథకం వర్తించదు.

ఈ పథకం క్రింద సహాయం పొందగోరేవారు వర్తక పాలాలలో కేంద్ర వైజ్ఞానిక పరిశోధన సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖకు దరఖాస్తు పెట్టుకోవాలి ఈ దరఖాస్తులను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా లేదా తాము నిర్ణయించిన ఏదైనా సంస్థ ద్వారా గాని పంపుకోవచ్చును

దర్యాప్తు సంఘాల చట్టం సవరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5

దర్యాప్తు సంఘాల చట్టం (1952) ని న్యాయశాస్త్ర నిదారణ సంఘం సవరించతలపెట్టింది. ఈచట్టాన్ని ఏవిధంగా సవరించాలో యీ సంఘం సిఫార్సు చేసింది.

ఈ విషయంలో ఆసక్తిగల సంస్థలూ వ్యక్తులూ తమ అభిప్రాయాలను 1962 ఫిబ్రవరి 20 వ తేదీలోగా అందేటట్లు డెప్యూటీ డాస్సమన్, లా కమిషన్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ-3 అనే చిరునామాకు పంపాలని ఆ సంఘం కోరుతోంది.

షార్ట్‌హ్యాండ్ పరీక్షా ఫలితాలు

HYDERABAD, Feb 5

The following is the provisional list of successful candidates of the Government Technical Examinations held during the last week of October 1961 in Shorthand (English and Telugu) and (High Speed Tests), subject to final confirmation in the Andhra Pradesh Gazette The failed candidates of Lower and Higher and passed candidates of Lower Grade and Higher Grade who are desirous of appearing, Shorthand Higher and High Speed Tests (150 180, and 200 W P M) respectively are allowed time upto March 7, 1962 to send their applications for admission to April 1962 Examinations without penal fee No further time is allowed thereafter even with any penal fee

Shorthand-Lower

FIRST CLASS
No candidate passed
SECOND CLASS
SRIKAKULAM 17 51 54 and 55
VISAKHAPATNAM 126 29 76 77 86 87 88 90 91 92 95 96 97 99 200 03 75 and 362-A
VIJAYANAGARAM 410 and 50
KAKINADA 474 75 76 78 81 558 69 76
751 52 and 53
AMALAPURAM 814 only
RAJAHMUNDRY 932 49 58 70 82 94
1006 28 33 49 52 76 and 81
ELURU 1146 47 48
1201 and 02
BHIMAVARAM 1381 only
MASULIPATNAM 1512 23 27 84 85 and 1663
VIJAYAWADA 1695
1708 48 81 93 97 99
1805 06 07 09 10 13 16 and 2061
GUNTUR 2541 43
2613 14 95
2713 14 88 and 2820
TENALI 2202 and 66
BAPATLA 2465 and 78
ONGOLE 2873 only
NELLORE 2887
2931 32 33 and 43
KURNOOL 3074
3135 and 50
ADONI No candidate passed
ANANTAPUR 3288 only
CUDDAPAH 3323 and 89.
CHITTOOR 3430 32 and 35
TIRUPATHI 3562 and 3602
HYDERABAD 3860 62
4006 07 38 40 57 60
4151 55
4268 69 70
4483.
4509 38 43 44
4725 29 39 and 46
Results of the candidates with Reg No 4786 4787 4788 4790 and 4791 are withheld

HIGHER GRADES

FIRST CLASS
No candidate passed
SECOND CLASS
SRIKAKULAM AND VIJAYANAGARAM No candidate passed
VISAKHAPATNAM 209 and 210
KAKINADA 580 only
AMALAPURAM, RAJAHMUNDRY ELURU, BHIMAVARAM, MASULIPATNAM AND VIJAYAWADA No candidate passed
GUNTUR 2696 only
TENALI, BAPATLA NELLORE, KURNOOL, ADONI, ANANTAPUR, CUDDAPAH, CHITTOOR, AND TIRUPATHI No candidate passed
HYDERABAD 4251
4363 66
4471
4754 and 70
150 WORDS PER MINUTE
HYDERABAD 4778 and 80
180 WORDS PER MINUTE
No candidate passed
200 WORDS PER MINUTE
No candidate passed

Telugu Shorthand (Lower Grade)

BHIMAVARAM No candidate passed
MASULIPATNAM 1651 only
HYDERABAD 3741 only

HIGHER GRADE

ELURU 1172 only
VIJAYAWADA No candidate passed
HYDERABAD 4775 only

Ayurveda And Homoeopathy Exam.

The Board of Examinations of Ayurveda & Homoeopathy of Shri Ramakrishna Medical Board, Hyderabad, fixed the date February 15, for taking fees for March 1962 examinations

Applications shall be received in the office upto February 25 with two rupees penalty

కాంగ్రెస్ 'జడివాన'కు తడియకుండా గొడుగులుపట్టుకోండి

—(O)—

ఆంధ్రప్రజలకు రాజాజీ విజ్ఞప్తి

నెల్లూరు ఫిబ్రవరి 5

ప్రస్తుల కాంగ్రెస్ ప్రభుత్వపు దుష్ట పరిపాలనమనే జడివాననుంచి తమను తాము కాపాడుకునే నిమిత్తం, ప్రజలు గొడుగులు వెంచి ఉంచుకోవలసిన తరుణం వచ్చిందని స్వతంత్రపార్టీనాయకుడు శ్రీమాన్ సి రాజగోపాలాచారి నిన్నరాత్రి ఇక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ అభిభాషించారు

శ్రీమాన్ సి. రాజగోపాలాచారి నిన్న రాత్రి ఇక్కడ వి. ఆర్. కళాశాల ఆవరణలో జరిగిన ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ పై విధంగా అభిలాషించారు.

ఇప్పుడు మనల్ని ఎదుర్కొంటున్న ప్రశ్న ఒక్కటేనని అని ఇరుకు 5 సంవత్సరాలపాటు మనల ప్రజలపై పరిపాలనక్రింద ఉండడంలో లేకవియంత్రృత్వపు పాలనక్రింద ఉండడంలో ఉన్నదేనని శ్రీ సి. రాజగోపాలాచారి అన్నారు. స్వతంత్రపార్టీ నాయకుడ

జకార్తాలో విద్యార్థులదాడి

—:(o):—

అమెరికా రాయబార కార్యాలయంపై

జకార్తా, ఫిబ్రవరి 5

సుమారు వందమంది ఇండోనీషియన్ విద్యార్థులు నేడిక్కడ అమెరికా రాయబార కార్యాలయం ముందు ప్రదర్శనలు జరిపి, కార్యాలయ భవనం కిటికీ బద్దలుకొట్టి, అక్కడున్న కార్లను నష్టపరచి, భవనంపైఉన్నపతాకాన్ని క్రిందకులాగి చించిపారేశారు.

వర్సిను ఇరియన్‌కు వేసవిలు తీసుకు వెళ్లే దమ్ విమానాలకు అమెరికా సౌకర్యాలు కల్పించినందుకే ఈ ప్రదర్శనలు జరిగినట్టు తెలుస్తున్నది.

రాయబార కార్యాలయం గోడపై ప్రదర్శనలు అమెరికా వ్యతిరేక నినాదాలతో పోస్టర్లు అంటించారు.

ఇండోనీషియా పైనికులు సంబంధాల పోలీసు దళాలు మెషిన్ గన్లు, రైఫిళ్లతో సిద్ధంగా ఉంచుకొని ప్రదర్శనలు జరిగిన స్థలానికి వెళ్లారు.

ఎగిరి పడుతున్న గోడ ముక్కలు తగిలి రాయబార కార్యాలయ సిబ్బంది నలుగురు గాయపడ్డట్టు తెలుస్తున్నది.

రాయబారి అక్షేపం

అమెరికారాయబారి హోవార్డ్ జోన్స్ విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ సుబాంద్రియో ఈ సంఘటన పట్ల లాంఛనంగా ఆక్షేపణ తెలిపారు. దీనికంతటికి ఇండోనీషియా ప్రభుత్వానికి దేశాధ్యక్షతవహించినట్టుగా పరిగణిస్తామని అన్నారు.

బందపాలెం పంచాయతీకి బహుమతి

నందిగామ సమితిలో ఉత్తమమైనదిగా నిర్ణయం

విజయవాడ ఫిబ్రవరి 5

నందిగామ సమితిలో ఉత్తమ పంచాయతీగా ఎన్నికైన బందపాలెం పంచాయతీకి ఇటీవల విజయవాడ రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ బి.ఎస్.ఎస్. మూర్తి, పంకజ రాఘవరావు షీల్డును ప్రదానం చేశారు.

పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఆర్. బుచ్చిరామ శేషయ్య షీల్డును పుచ్చుకొన్నారు.

ఈ పంచాయతీలో పూర్తుగా పన్నులను వసూలు చేశారు. రెండు గ్రంథాలయాలను, ఒకప్రక్క మందిరాన్ని గ్రామంలో వెంకట్లాపురం నాలుగు మైళ్ళ రోడ్డును నిర్మించారు గ్రామ సంతతికి విద్యుద్దీపాలు సరఫరా చేశారు.

ఇండియాపట్లఅల్జీరియన్ ప్రజల కృతజ్ఞత

బొంబాయి, ఫిబ్రవరి 5

అల్జీరియా విమోచన పోరాటాన్ని భారతీయులు సమర్థిస్తున్నందుకు వారికై తమ దేశస్థులకు గౌరవమర్యాదలు ఉన్నదని ఇండియాలోని అల్జీరియా కాన్సులర్ ప్రతినిధి మిస్టర్ ఎంఎ వేడిక్కడ అన్నారు.

అల్జీరియా పోరాటాన్ని సమర్థిస్తూ ప్రధాని నెహ్రూ ప్రకటనపట్ల అల్జీరియా దేశస్థులు చాలా సంతోషించారని భోపాల్ కాస్మోపాలిటన్ క్లబ్‌లో ప్రసంగిస్తూ ఏకర్ అన్నారు

ప్రస్తుతం కాన్సులర్ ప్రభుత్వం విజయవంతమైన అల్జీరియా ప్రభుత్వాన్ని త్వరలో గుర్తిస్తుందని తమ దేశస్థులు ఆశిస్తున్నారన్నారు.

అల్జీరియా ఉద్యమాన్ని సమర్థిస్తూ ఎంతో హతమయ్యారని, 5 లక్షలమంది ప్రాణాలు అల్జీరియా జైళ్ళలో మగ్గుతున్నారని తెలియజేశారు.

అల్జీరియా ప్రభుత్వానికి ప్రజాస్వామ్యంలో స్థానం ఉన్నదని, తటస్థవిదానాన్ని వారు అనుసరిస్తారని, ప్రాతఃస్మరణీయమంటే కమ్యూనిస్టులకు ఎట్టి పాత్ర లేదని తెలియజేశారు.

సింహళంలో ప్రభుత్వ వ్యతిరేక కుట్ర

మరొకరి అరెస్టు

కొలంబో, ఫిబ్రవరి 5

బండారనాయకె హత్యకు ఉపయోగించిన పిస్టల్ యజమాని అప్పికో యామ గత రవు కుట్రకు సంబంధించి అరెస్టు చేశారు

దీనితో అరెస్టుల సంఖ్య 24 అయింది. విన్న అరెస్టు చేసిన అమరాడి సిలాపేరు కూడా బండారనాయకె హత్యకేసులో ప్రస్తావనకు వచ్చినది. అయితే ఆయనను మన్నించి కోర్టు దుండలు చేసినవి.

సహకార వ్యవసాయం రైతుకు గొడ్డలిపెట్టు

మున్షీ విమర్శ

అహమదాబాద్, ఫిబ్రవరి 5

స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ కె. యం. మున్షీ ఇటాపీలో ఒక పెద్దబహిరంగ సభలో మాట్లాడుతూ స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు గా ఎన్నికైన పార్టీకార్యదర్శి, రాష్ట్రాలలో పేర్కొనబడిన్నట్టు వ్యక్తి సేవ్యక్తికి కావాడడాన్ని సహకారాలా వ్యవసాయం రైతుకు వ్యవసాయ కూలీ దళకు నష్టం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు తూట్లు పొడుచేస్తుందని శ్రీ మున్షీ విమర్శించారు.

కాశ్మీర్ లో నామినేషన్లు

శ్రీనగర్, ఫిబ్రవరి 5

కాశ్మీర్ అసెంబ్లీ 78 స్థానాలలో 71 స్థానాలకు 276 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలుచేశారు. కాశ్మీర్ రాష్ట్రంలో చేసినర్ కాన్ఫరెన్స్ చెందిన అభ్యర్థులు 43 మంది స్వతంత్రఅభ్యర్థులు 44 మంది, నామినేషన్లుదాఖలుచేశారు. జమ్ము రాష్ట్రంలో మొత్తం 30 నియోజక వర్గాలలోను 28 నియోజక వర్గాలకు 189 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలుచేశారు.

ఓటర్ల గుర్తింపు పత్రాలు

నినాదాలు వుండరాదని ఎన్నికల కమీషన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5

ఎన్నికల సందర్భంలో అభ్యర్థులు ఓటర్లకు ఇచ్చే అనధికార గుర్తింపు పత్రాలలో ఏ సమాచారం చేర్చారో, ఏది చేర్చకూడదు అన్న విషయంపై సందేహాలు వెలిబుచ్చడం జరిగినదనీ, ఓటర్ల జాబితా ప్రకారం వోటరు యొక్క వరుస సంఖ్య విడిగా ఇవ్వాలనీ, ఒకరు యొక్క పేరు పోలింగ్ స్టేషన్ యొక్క పేరువరుస సంఖ్య కూడా ఇస్తే పునరావృతకరుగా వుండదనీ ఎన్నికల కమిషన్ నేడొక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

అగుర్తించిన పత్రాల పైన సభ్యుడియొక్క లేక అభ్యర్థికి శోభాయించిన ఎన్నికల చిహ్నంయొక్క ముద్ర వేసిన అభ్యంతరం లేదని అయితే ఎన్నికల వివాదాలు, వలాని అభ్యర్థికి లేక వలాన పార్టీకి ఓటు చేయాలన్న విజ్ఞప్తులు మాత్రం వుండరాదని స్పష్టం చేయబడింది.

భాక్రానంగల్ ప్రాజెక్టుకు కేంద్ర సహాయం

92 లక్షలు అప్పు మంజూరు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5

భాక్రానంగల్ ప్రాజెక్టుపై అర్థ పరిచయ పనులకుగాను కేంద్రసహాయాంక్రింద 1961-62లో పంజాబు రాష్ట్రప్రభుత్వానికి రు 92 లక్షలు అప్పు మంజూరుచేశారు.

ఈ ప్రాజెక్టుకోసరమై పంజాబు రాష్ట్ర ప్రభుత్వానికి ఇంతవరకు ప్రస్తుతపు బుణం కూడా కలుపుకుని మొత్తం రు 197.28 కోట్ల వరకు అప్పుమంజూరుచేయడం జరిగింది.

క్షయవ్యాధి చికిత్సలో పోస్టుగ్రాడ్యుయేట్ పునశ్చరణ తరగతులు

హైదరాబాద్, ఫిబ్రవరి 5

ఎర్రగడ్డలోని క్షయ గుండెజబ్బుల చికిత్సా సంస్థలో గతనెల 2వ తేదీన పోస్టుగ్రాడ్యుయేట్ పునశ్చరణ తరగతులకు రాష్ట్ర వైద్యారోగ్య డైరక్టర్ మేజర్ కె. యస్. రావు ప్రారంభోత్సవం జరిపారు.

ఆంధ్రప్రదేశ్ క్షయవ్యాధి నిర్మూలన సంఘం మూడు నెలలపాటు సాగే ఈ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నది. రాష్ట్ర తర ప్రాంతాలనుంచి కూడా కొందరు అభ్యర్థులు వచ్చారు. డాక్టర్ యామ్. కె. సందీప్ శిక్షణార్థులకు స్వాగతం చెప్పారు.

జాస్తి జగన్నాథం కాలధర్మం

విజయవాడ ఫిబ్రవరి 5

"ఆంధ్రప్రభ" సబ్ ఎడిటర్ జాస్తి జగన్నాథం గత శనివారం ఉదయం 10 గంటలకు గుండెపోటువల్ల ఆకస్మాత్తుగా మరణించారు.

వారికి ఉప సంపాదకులు, సంపాదకులు భార్య సిబ్బంది వెంటనే ఆయన యింటికి వెళ్ళి సానుభూతిని తెలిపారు. ఆయన భౌతిక కాయాన్ని స్వగ్రామమైన కూచిపూడికి తీసుకపోయారు.

విడార్, ఫిబ్రవరి 4

నారి కంట్రాక్టు నాయకత్వంలో 1 మంది సభ్యులగల భారత క్రికెట్ జట్టు వెస్ట్ ఇండీస్ పర్యటనకు బయలుదేరి, వాతావరణం సరిగా లేనందున న్యూయార్క్‌లో ఆగింది.

Printed by K. R. Pattabiram B.A for the Proprietors at the Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderbad. Managing Editor & Publisher K. R. Nandagopal L.M.E.E. Editor: Gora Sastri.

రష్యాతో విభేదాలు పరిష్కారమైనట్టు అదౌలా ప్రకటన

ఐక్యరాజ్యసమితి, ఫిబ్రవరి 5

రష్యాతో తమకు గల అభిప్రాయ భేదాలు తొలగిపోయినట్టు కాంగో ప్రధాని పిరిల్ అదౌలా ఇక్కడ పోలియట్ ప్రతినిధి వెలోయన్ జోరిన్‌తో రెండు గంటల సేపు చర్చ జరిపిన మీదట ప్రకటించారు.

చర్చల అనంతరం కరదాలనంచేస్తున్న పోజులో జోరిన్‌తో ఫోటో తీయించుకొన్నారు.

పరస్పర స్నేహ సంబంధాలకల రెండు దేశాల ప్రభుత్వ ప్రతినిధుల మధ్య జరిగిన సౌహార్దత చర్చలు అని వారు అభివర్ణించారు తమ సమావేశాన్ని అభివర్ణించారు.

జోరిన్ అభ్యర్థన పైననే ఈ సమావేశం జరిగినది.

కాంగో పరిస్థితిపై చర్చించే విమిత్రత భద్రతామండలి సమావేశం జరపాలని ఇటీవల కోరినందుకై జోరిన్ క్షమాపణలు చెప్పుకోవలసిన అగత్యంలేదనీ, ఆ విషయంలో తమ ప్రభుత్వ విధానాన్ని ఆయన వివరించారనీ, రెండు దేశాల మధ్య ఏర్పడిన అపోహలు తొలగిపోయాయనీ అదౌలా పేర్కొన్నారు.

హత్య కేసులో ఇద్దరి అరెస్టు

గుంటూరు, ఫిబ్రవరి 5

గోవిందస్వామి, హత్య కేసులో, కృపానందకుమార్, కనకబాబుల్లోడు అనే వారిని పోలీసు వారు పట్టుకొన్నారు. ఇంకను అన్వేషణ జరుగుతున్నది.

పోలీసులు కూడా జడుసుకొనేపార్టీ

నెల్లూరు, ఫిబ్రవరి 5

ఒక కాలంలో ప్రజలు పోలీసులను చూచి భయపడుతూ దేరారని, నేడు ఆ పోలీసులే కాంగ్రెస్ పార్టీవారిని చూచి జడుసుకొంటున్నారని స్వతంత్రపార్టీ విద్యార్థి శ్రీ పి. రంగోపాలాచారి పేర్కొన్నారు.

కావలిలో ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతున్న రాజాజీదేశంలో నేడు అనేక కుట్రలున్నాయనీ, వాటన్నిటిలోకి "కాంగ్రెస్‌కుట్ర" పెద్ద కుట్ర అని అన్నారు.

రైలుపెట్టెకోసం నిరాహారదీక్ష

రాజకోట, ఫిబ్రవరి 5

గుజరాత్, అసెంబ్లీకి పోటీచేయనున్న ఒక స్వతంత్ర అభ్యర్థి శ్రీ కాంతిలాల్ షా. హల్‌వాల్ మెహసానా స్టేషన్లమధ్య ఒక రిజర్వ్ ఎక్స్‌ప్రెస్‌లో ఒక వరకు రైలుపెట్టె వేయాలని కోరుతూ, (ధర్నా) రైల్వే స్టేషన్‌ముందు, నిన్నటినుంచి నిరాహారదీక్ష ప్రారంభించారు.

విమాన ప్రమాదంలో 18 మంది మరణం

ఓమ్, ఫిబ్రవరి 5

లిమా టిగోమేరియా మధ్య ప్రయాణం చేసే విమానం పెరు జాతీయానికి 550 కిలో మీటర్ల సమీపంలో నిన్న మధ్యాహ్నం కూలిపోవటంతో అందులో ఉన్న 18 మంది మరణించారు.

వీరిలో ముగ్గురు పెరూవాళ్ళు సిబ్బంది 15 మంది ప్రయాణీకులు ఉన్నారు.

భారత క్రికెట్ జట్టు ట్రినిడాడ్ చేరిక

పోర్టుఆఫ్‌స్పెయిన్, ట్రినిడాడ్ ఫిబ్రవరి 5

కంట్రాక్టర్ నాయకత్వంలో 17 మంది సభ్యులకు భారత క్రికెట్ జట్టు ఎన్నో సూర్యాస్తమయ సమయానికి ఇక్కడికి చేరినది. మాజీ క్రికెట్ కెప్టెన్ గులామ్ అహమద్ ఈ జట్టుకు మేనేజర్‌గా ఉన్నాడు.

సహకార సేద్యంలో "రైతులు బానిసలే"

కాంగ్రెసు విధానంపట్ల శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి నిశిత విమర్శ

గుంటూరు, ఫిబ్రవరి 5

సహకార సేద్యం రైతులను బానిసలుగా తయారుచేస్తుందని గొటిపాడు ఎన్నికల సభలో ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి విమర్శించారు.

పెనకానిమంచి పోటీచేస్తున్న స్వతంత్ర పార్టీ అభ్యర్థి శ్రీ బి. వి. శివయ్య ప్రసంగిస్తూ ప్రభుత్వం అవలంభిస్తున్న విదేశీ విధానంవల్ల భారతప్రజలు విదేశాలకు తల ఒగ్గవలసి వస్తుందని విమర్శించారు.

కాంగ్రెసుప్రభుత్వం కమ్యూనిస్టు సిద్ధాంతాలను అమలుపరుస్తున్నదికాని గాంధి వెల్లడించిన సోషలిజాన్ని మాత్రం అమలుపరచడం లేదు ఒంగోలు లోక్ సభకుపోటీ చేస్తున్న స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ ఎన్. పిరాబారి ఉపన్యసించారు. 1952 లో కమ్యూనిస్టులనుంచి మద్రాసును కాపాడినప్పటికీ పిత్రాప్రధాని నెహ్రూ రాజాజీని విమర్శిస్తున్నందుకు తమ పదవిని త్యజించారు.

పరకు పూర్వం అలంకృతమైన ఎడ్లబండిపై నాయకులను ఊరేగించారు.

విమాన యానంపై గ్రహకూటప్రభావం!

బొంబాయి, ఫిబ్రవరి 5

నేటి ఉదయం భావనగర్ నుంచి బొంబాయికి వెళ్ళిన బి. ఎ. సి. విమానంలో ఒక్క వయోజనుడు కూడా లేడు, అనగ్రహకూట శీల్లు ఎవరూ ప్రయాణం చేయలేదట.

కమ్యూనిస్టు బలపరిచే స్వతంత్ర అభ్యర్థులు

కాంగ్రెస్ వ్యతిరేకోద్యమ సృజనకే జరుగుతున్నట్లు ప్రకటన

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 5

కాంగ్రెసుకు వ్యతిరేకంగా బలవత్తరమైన ఉద్యమాన్ని సృజించేందుకే స్వతంత్ర అభ్యర్థులను తామా బలపరచుచున్నట్టు పల్లి జెర్ల ఎన్నికల సభలో ప్రసంగిస్తూ కమ్యూనిస్టు నాయకుడు భావనమండలి సభ్యుడు అయిన శ్రీ యస్ అప్పారావు వివరించారు.

పెంటపాడు వియోజకవర్గంలో డాక్టరు కోడే వెంకటరావు తాడేపల్లి గూడెంలో శ్రీ జి. రామనాయకులు, ఆలంపూరు తదితరులకు వియోజకవర్గంలో శ్రీ వి. ఇంద్రయ్య బెదులూరులో శ్రీ యస్. రామమోహనరావు, ఉండిలో శ్రీ పి. వి. తిమ్మరాజు, కొవ్వూరులో శ్రీ కె. కృష్ణారావు మొదలైన స్వతంత్ర అభ్యర్థులను కమ్యూనిస్టు పార్టీ బలపరుస్తున్నదని తెలిపారు.

ఉయ్యూరు సామూహిక సత్యాగ్రహంలో ఇద్దరు విద్యార్థుల ప్రవేశం

నూతన పాలిటెక్నిక్ నెలకొల్పనందుకు నిరసన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 5

ఉయ్యూరులో పాలిటెక్నిక్ నెలకొల్పనందుకు నిరసనగా సాగుతున్న సత్యాగ్రహంలో గత శనివారంనాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇద్దరు చేరారు.

ఆరవతరగతి చదువుతున్న 11 సంవత్సరాల కొడాలిస్టాలిన్. యస్. యస్. ఎల్. సి. చదువుతున్న కందుగ్రి మురళీధరరావు అనే ఇద్దరూ ఈ సత్యాగ్రహంలో ప్రవేశించారు.

లోగడ ఉన్న పాలిటెక్నిక్‌ను గత సంవత్సరం విజయవాడకు తరలించి మళ్ళీ ఇక్కడ ఒకటి నెలకొల్పనందుకు నిరసనగా గత గణతంత్ర దినోత్సవంనాడు సామూహిక సత్యాగ్రహం ప్రారంభించారు.

గ్రామపౌరులూ వర్తకులూ స్థానిక సంఘాలతోపాటు కూడా కొంతమంది. ఈ సత్యాగ్రహంలో గత శనివారం పాల్గొన్నారు.

సత్యాగ్రహ సత్యాగ్రహాన్ని ఒక సంఘాన్ని కూడా ఏర్పరచారు.

వెలి బెదరింపులకు భయపడేది లేదు

క్యూబా సోషలిస్టు దేశంగానే ఉండితీరుతుందని అధ్యక్షుడు డార్టికాస్ ప్రకటన

హవానా, ఫిబ్రవరి 5

ఇప్పుడు ఇకముందు కూడా క్యూబా సోషలిస్ట్ దేశంగానే ఉంటుందని అధ్యక్షుడు ఆస్వారిల్లో డార్టికాస్ నిన్న ఇక్కడ స్పష్టీకరించారు

నిన్న క్యూబా రాజధాని హవాలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ లాటిన్ అమెరికన్ దేశాల మంత్రులకు ఇదే క్యూబా సమాధానం "అని డార్టికాస్ అనగా లక్షలాది ప్రజలు జయధ్వానాలు చేశారు.

క్యూబాను అమెరికన్ రాజ్యాలు వంటివంటి బహిష్కరించాలని, దాని ద్వారా కూడా ఆ దేశాన్ని కి ఏ కాకి గా చేసేందుకై చర్యలు తీసుకోవాలని కర్యలుంచి పాంబాడిల్ ఎన్నే సమావేశాన్ని ప్రస్తావిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

క్యూబాతో వాణిజ్య సంబంధాలు తెగతెంపులు చేసుకోవలసిందిగా కెనడా పెనా, ఆ సమావేశ విద్యాలలో ఏకీభవించాలని ఇతర దేశాల సైనికవర్గాలపై ఒత్తిడి జరుగుతున్నదని కూడా డార్టికాస్ ఆరోపించారు.

"తమ కుయుక్తుల దృష్ట్యా దేశానికై సర్వ త్యాగంచేయటానికి సంసిద్ధం కండి" అని ఆయన క్యూబా ప్రజలకు ఉద్బోధించారు. "బలమైన, సంఘటితమైన ప్రజాస్వామ్యదేశంగా మనం లాటిన్ అమెరికన్ ప్రభుత్వాధినేతలకు చెప్పే సమాధానం "క్యూబా నేడు, ఇకమీదటకూడా సోషలిస్టు దేశంగానే ఉంటుందని" చెప్పవలసి ఉంటుంది. "అని డార్టికాస్ అన్నారు.

"ప్రతిఘటించి కృషిచేయాలి, ఉత్పత్తి చేస్తూ పోరాడాలి" అనేదేక్యూబానంచి దిగుమతులను ఏపేరించిన అమెరికాకు మన సమాధానం అనుకూలా డార్టికాస్ అన్నారు.

కమ్యూనిస్టుదేశాల ప్రభుత్వ నాయకుల సందేశాలు

అధ్యక్షుడు డార్టికాస్ ప్రసంగానంతరం అ బహిరంగసభలో, రష్యా, చైనా ప్రధాన మంత్రులు, కమ్యూనిస్టుతర వాయకులనుంచి క్యూబాకు అండగా ఉండగలమని సందేశాలు చేస్తూ వచ్చిన సందేశాలను చదివి వినిపించారు.

డార్టికాస్ ప్రసంగానికి ముందు దుర్రభాని కాస్ట్రో ఉపన్యసించారు. క్యూబాకు వ్యతిరేకంగా పాంటాడెరోఎన్నే సమావేశంలో ఓటు చేసిన 14 దేశాలు సమైక్యమైనప్పటికి కూడా క్యూబా విప్లవం నేటి సభలో సమీకరించినంతమంది ప్రజలను సంఘటిత చేయాలని హెచ్చరిక చేశారు.

ఒకేపుడుసుడు ఒకే శ్రీ అఖరుకు ఒకే తుపాకీ ఉన్నంత వరకు పతిమటించగలమని కాస్ట్రో హెచ్చరిక చేశారు. అమెరికన్ దురాక్రమణను ప్రతి. టిచే నిమిత్తం సైన్యాలను నిర్మాణం చేయడం జరుగుతున్నదని ఆయన అన్నారు.

సోవియట్ విప్లవశక్తులను పునరుద్ధాటిస్తూ కాస్ట్రో హవాన్ రెండవ ప్రకటనను చదివారు.

అమెరికా ప్రభుత్వానికి భయంకలిగి నున్నది క్యూబా విప్లవంకాదనే లాటిన్ అమెరికన్ విప్లవమని కాస్ట్రో ఆ ప్రకటనలో పేర్కొన్నారు

లాటిన్ అమెరికన్ దేశాలలో అమెరికా జోక్యానికి, దోపిడికి ఆ ప్రకటన కొన్ని ఉదాహరణలను పేర్కొన్నది. ప్రకటనను కాస్ట్రో చదివిన వెంటనే ప్రజలు జయధ్వానాలుచేశారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 5

ఆయుర్వేద కళాశాల విద్యార్థులు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నివాసం ముందు చేస్తున్న తమ బైఠాయింపు సమ్మెను విరమించి నేడు ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఇంటిముందు ప్రారంభించారు.

చైనాకు పోర్చుగీసు గతి తప్పదు

ఆక్రమిత భూభాగాన్ని ఖాళీ చేయకపోతే తథ్యమని రాయపూర్ సభలో శ్రీ శాస్త్రి ఉద్ఘాటన

రాయపూర్ ఫిబ్రవరి 5

భారత దేశ ఉత్తర సరిహద్దును ఆక్రమించడం అన్యాయమని చైనాకు తెలియజేయడం జరిగినదనీ ఆక్రమిత భాగాన్ని అది ఖాళీ చేయని పక్షంలో గోవాపై జరిపిన పాయుధ చర్యే దానిపై కూడా జరపవలసి ఉంటుందనీ గత రాత్రి ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఉద్ఘాటించారు.

చైనానికాని ప్రజాస్వామ్యాన్ని గురించి తెలియజేయడానికి ప్రస్తుత ఎన్నికలను వినియోగించాలని వివిధ పార్టీలకు శాస్త్రి విజ్ఞప్తి చేశారు.

పరిపాలనలో అవినీతిని పూర్తిగా తుడిచిపెట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందనీ, ఎన్నికలలో నృత్యగా అధికమెత్తం స్థానం కాకుండా ఉండడానికి కూడా కృషి చేస్తున్నదనీ అన్నారు. దేశంలో ఉత్పత్తిని అధికం చేయడానికీ, శీఘ్ర గతిని పారిశ్రామికంగా దారతావిని తీస్తే దేశదాటికి కూడా కృషి చేస్తున్నదన్నారు.

ప్రజాస్వామ్యం ప్రతిపక్షాన్ని కాంగ్రెస్ ఆహ్వానిస్తుందనీ, కానీ భారత దేశంలో ఏ ప్రతి పక్షమూ సిద్ధాంత ప్రాతిపదికపై ఏర్పడలేదనీ తులమత, వ్యక్తిగత ప్రాతిపదికలపైనే ఏర్పడ్డాయన్నారు.

స్వతంత్ర అభ్యర్థులకు కూడా ఎన్నికల నైతిక నియమావళి సరఫరా

శ్రీ కె సుబ్బారావు వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 5

వివిధపార్టీలుయాపొందించిన ఎన్నికలలో నైతికనియమావళిని స్వతంత్ర అభ్యర్థులకు కూడా అందజేయడం జరుగుతుందని ఎన్నికల ప్రధానాధికారి శ్రీ కె. సుబ్బారావు పత్రికా విలేకరులకు తెలియజేశారు.

ఈ నియమావళి సూత్రాలను ఎవరైనా ఉల్లంఘిస్తే ఆ పార్టీ కార్యకర్తలకి తెలియజేయాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి వివిధ పార్టీలమధ్య ఇదొక పెద్దమనుషుల ఒడంబడికలని శ్రీ సుబ్బారావు అన్నారు.

5 మందికి శ్రీవెంకటేశ్వర యూనివర్సిటి గౌరవ పట్టాలు

తిరుపతి, ఫిబ్రవరి 5

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఈ నెల 10 వ తేదీన జరుగబోవు ప్రాతఃకోల్పోవం సందర్భంలో 5 మందికి గౌరవ పట్టాలను ఇవ్వటానికి నిశ్చయించింది.

మదరాసు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్‌కు "డాక్టర్ ఆఫ్‌లాస్" పట్టాన్ని, రాష్ట్రప్రభుత్వ ఆస్థానకవి మహోపాధ్యాయ శ్రీ కాకి కృష్ణమాచార్యులకు, సంస్కృత పండిత్ శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడికి "డాక్టర్ ఆఫ్ లిటరేచర్" పట్టాలను శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ వ్యాయామ విద్యా డైరెక్టరు శ్రీ ఎల్. కె. గోవిందరాజులు నాయుడికి ఉత్కృష్ట విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు, టాక్టర్ పరిశోధక డాక్టరు ఆఫ్ సైన్సు పట్టాలను ఇస్తారు.

రాష్ట్రగవర్నరు శ్రీ భీమ్‌సేన్ సచార్ హ్నాలకోవిన్యాసం చేస్తారు.

(వ్య. వి.)

నెల్లూరు పట్టణంలో సంపూర్ణ హర్తాళ్

సమ్మె చేస్తున్న విద్యార్థుల కోరికపై అన్ని దుకాణాల మూసివేత

నెల్లూరు, ఫిబ్రవరి 5

సమ్మెచేస్తున్న స్థానిక ఎ. ఆర్. కళాశాల విద్యార్థుల విజ్ఞప్తి నను సరించి ఇక్కడ నేడు కూరగాయల మార్కెట్‌తోసహా అన్ని దుకాణాలవారు సంపూర్ణ హరాళ్ చేశారు.

విద్యార్థులు జట్టుగా అన్నిఅంగడ్లకువెళ్ళి నేడు దుకాణాలు మూసివేయ వలసివచ్చిన పరిస్థితులను కోరారు. నేటిమధ్యాహ్న సమయానికి

అదుపుతప్పిన విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు.

నగరంలో పోలీసులు గస్తీ తిరుగుతున్నారు.

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీకి అనుబంధమైన ఇతర కళాశాలల విద్యార్థులతో పాటు ఎ. ఆర్. కళాశాల విద్యార్థులుకూడా ఇతర విషయాలతోపాటు జనరల్ ఎడుకేషన్‌లో పరీక్ష ఉండకూడదని కోరుతూ 46 రోజులుగా సమ్మె చేస్తున్న విషయం పాఠకులకు విదితమే.

గుంటూరులో సభలకు లైసెన్సులు

గుంటూరు ఫిబ్రవరి 5

గుంటూరుజిల్లాలోని 2885 గ్రామాల్లోనూ లైసెన్సు లేకుండా బహిరంగ సభలుగానీ ఊరేగింపులుగానీ జరపకూడదని జిల్లా పోలీసు సూపరింటెండెంటు పున్నయ్య విశేష ఉత్తర్వులు విడిచారు.

వివాహ, ఎత సందర్భమైన పూరేగింపులను ఈ ఉత్తర్వు స్పర్శించదు.

శాంతిభద్రతల రక్షణకై 10 లేక 12 పోలింగ్ కేంద్రాలకు పోలీసు సంరక్షణ ఏర్పరచిస్తాయనీ, ఇలా అదనంగా ప్రతి 5, 6 నందరాల దగ్గరలు 'పైకెటింగ్' పార్టీకూడా ఉంటుందనీ ఇవి ఒక ఇక్కడి పెద్దగుడి ఆవరణలో ఉంటాయనీ పరిచారు.

ఎన్నికలలోనూ మాత్రం ప్రతి నియోజక వర్గంలోనూ వైర్‌లెస్ సెట్లను ఏర్పాటు చేస్తారనీ, ఉద్వారా ఎప్పటి సమాచారం అప్పుడు తెలుసుకోడానికి వీలు కలుగుతుందనీ అన్నారు.

ఎటువంటి అత్యవసర పరిస్థితినైనా తట్టుకోడానికి పోలీసుబలం సన్నద్ధమై ఉన్నదని శ్రీ పున్నయ్య తెలిపారు.

సాధు సుబ్రహ్మణ్యం పిటెటింగు కొనసాగింపు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 5

మద్యపానాన్ని నేరంగించడం మానవుని అభ్యర్థిస్తూ మహాత్ముని నిర్యాణ దినం నాడు కొత్తగిరి కలుదుకాణం ముందు ప్రారంభించిన పికెటింగును సర్వోదయ నాయకుడు సాధు సుబ్రహ్మణ్య ఇంకా కొనసాగిస్తున్నారు.

నగరంలో నేడు

పాయింటు 5 గంటలకు ద్వారకాలో ధార్మికోత్సవాల పంచ వర్షవత్సర సమావేశ సమైక్య కళాశాలలో డాక్టరు వి రామజోగారావుగారి అధ్యక్షతనజరుగుతుంది ఉత్సవాల తేదీలు పై సమావేశంలో నిర్ణయం జరుగుతుంది.

మరికొందరు అభ్యర్థులకు కమ్యూనిస్ట్ పార్టీ మద్దతు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 5

రాష్ట్రంలో మరి కొందరు అభ్యర్థులను కూడా బలపరచటానికి కమ్యూనిస్టు పార్టీ నిశ్చయించినట్టు కార్యదర్శి శ్రీ ఎన్. రాజశేఖర్‌రెడ్డి గత శుక్రవారం తెలిపారు.

ప్రస్తుతం రాష్ట్రంలో కమ్యూనిస్టుపార్టీ 186 శాసనసభ స్థానాలకు, 20 పార్లమెంటు స్థానాలకు పోటీ చేయటంలేదు. స్వతంత్ర అభ్యర్థులలో 12మంది శాసనసభకి ఇద్దరిని పార్లమెంటు స్థానానికి బలపరచనున్నట్టు అయిన తెలిపారు.

ఇతర పార్టీల అభ్యర్థులను కొందరిని కమ్యూనిస్టుపార్టీ బలపరచాలని నిశ్చయించే సూచనలేగాక కూడ విడుదలచేసి అసెంబ్లీ నియోజకవర్గాలు జిల్లాలు:-

పారవాడ: శ్రీ ఎన్ అప్పలనాయుడు. బొడవర:- శ్రీ బోంగి గంగినాయుడు (ప్రజాపార్టీ)

తూర్పుగోదావరిజిల్లా.

ప్రత్తిపాడు:- శ్రీ ముదగడ వీరరాజు పుత్రు. తుని:- శ్రీ కోటా జనార్దనరావు (పి. ఎస్ పి.) పిఠాపురం: శ్రీ పేకేటి తిమ్మరాజు. పామర్రు:- శ్రీ మేడు వీరన్న రామచంద్రరావు:- డాక్టర్ నందిపాడ సత్యనారాయణరావు. చెయ్యూరు:- శ్రీ భూపతిరాజు బుచ్చికృష్ణమరాజు, కొండపేట: శ్రీ ముత్యాలబ్బాయి

పశ్చిమ గోదావరిజిల్లా

ఉండి: శ్రీ పి. తమ్మరాజు. కొవ్వూరు: శ్రీ కోడూరు శ్రీకృష్ణారావు తాడేపల్లిగూడెం: శ్రీ గడారి మూనాయుడు. పెంటపాడు:- శ్రీ కోడే వెంకటరావు. దెందులూరు:- శ్రీ మోటమర్రి రామమోహనరావు. తణుకు: శ్రీ చిట్టూరి ఇంద్రయ్య కృష్ణా జిల్లా: బందరు:- శ్రీ పెనమలి గుర్రమ్మరావు:- మల్లేశ్వరం:- శ్రీ ఎర్రమల్లి చెట్టు కృష్ణమూర్తి మచిలీపట్నం:- శ్రీ గాలాబామానందం

అనంతపూరుజిల్లా